www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450




నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :349 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 8 ఆదివారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 349 | Rangareddy | Editor : Yela.Purushotham | 8 Sunday, MARCH 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# అమెరికా అధ్యక్షుడే హైదరాబాద్ దిగి వచ్చేలా అద్భుత నగరం





- సీఎం రేవంత్ రెడ్డి
- శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ వద్ద ఏకో పార్క్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం హైదరాబాద్ కు మణిహారం కానుందన్న సీఎం
- కేసీఆర్ కుటుంబం ఫామ్ హౌస్ లు కట్టుకోవడం తప్ప చేసిందేమీ లేదన్న సీఎం రేవంత్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 7 (నగరనిజం ప్రతినిధి):** మూసీ సుందరీకరణ తోపాటు తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో పాటు ఎలన్ మస్క్ లాంటి ప్రపంచ దిగ్గజాలు భాగ్యనగరాన్ని వీక్షించడానికి రాక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రపంచమే నివ్వెర పోయేలా భాగ్యనగరాన్ని తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ (హిమాయత్ సాగర్ వద్ద) నిర్మించిన ఎకో పార్క్ ను శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ఎకో పార్కును ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.... త్వరలోనే కొత్వాల్ గూడ ప్రాంతం పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందుతుందని చెప్పారు. భాగ్యనగరాన్ని వరద ముంపు బారి నుంచి పరిరక్షించడానికి నిజాం నవాబులు హిమాయత్ సాగర్ తో పాటు గండిపేట జలాశయాలను నిర్మించాలని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నిజాం నవాబులు నిర్మించిన హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలతో హైదరాబాద్ జంట నగరాల ప్రజల దాహార్తి తీరిందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఒకప్పుడు ప్రజలకు తాగు సాగునీటిని అందించిన మూసీ నది నేడు మురికి కూపంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం ఫామ్ హౌస్ లు నిర్మించుకోవడం తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో భాగ్యనగరం అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. గుజరాత్ సబర్మతి నది, ఢిల్లీ యమునా నది, ఉత్తర ప్రదేశ్ లోని గంగా నది తరహాలోనే హైదరాబాద్ లోని మూసీ నది సుందరీకరణ కోసం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మరోవైపు ప్రపంచమే నివ్వెర పోయేలా ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో భాగ్యనగరం అభివృద్ధిని చూసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో పాటు ఎలన్ మస్క్ లాంటి ప్రపంచ దిగ్గజాలు సైతం భాగ్యనగరాన్ని విక్షించడానికి రాక తప్పదని రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. మూసీ నది సుందరీకరణ తర్వాత నదికి రెండు వైపులా పెద్ద ఎత్తున టూరిజం హబ్, షాపింగ్ మాల్స్ రాబోతున్నాయని, ఇక్కడ రాత్రి వేళల్లో కూడా వ్యాపారాలు సాగేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. దీనివల్ల తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగులైన ఎందరికో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఒకప్పుడు రంగారెడ్డి జిల్లా లో పెళ్లికాని యువకులకు పిల్లను ఇవ్వాలంటే ఆలోచించేవారని, కానీ నేడు రంగారెడ్డి జిల్లా లో భూముల ధరలు కోట్లల్లో పలుకుతుండడంతో అబ్బాయిల కోసం వెతికే పరిస్థితి నెలకొందని సీఎం రేవంత్ రెడ్డి చమత్కరించారు. ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడే విధంగా రంగారెడ్డి జిల్లా దినదినాభివృద్ధి చెందుతోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.


### సబితక్క అభివృద్ధికి అడ్డుపడకు - సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రాంతానికి చెందిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా అభివృద్ధిని అడ్డుకోవడం సబబు కాదని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మా అక్కకు ఒకటే విజ్ఞప్తి అంటూ పరోక్షంగా సబితా ఇంద్రారెడ్డి పేరును ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.... ఫామ్ హౌస్ లో నిర్మించుకున్న వారితో చేతులు కలిపి జిల్లా అభివృద్ధికి అడ్డుపడొద్దని పదేపదే విజ్ఞప్తి చేశారు.

### ఎక్కడి వారికి అక్కడే ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తాం - సీఎం రేవంత్ రెడ్డి

స్థానికులకు అందుబాటులో ఉండే విధంగా ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో నియోజకవర్గాల వారీగా ఎక్కడి వారికి అక్కడే అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ భూముల్లో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,
చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తదితర నేతలు అధికారులు పాల్గొన్నారు.





# వేసవిలో నీటి సమస్యలు లేకుండా చర్యలు

- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



**మహేశ్వరం మార్చి 07, (నగరనిజం) :** వేసవిలో నీటి సమస్యలు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు మహేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ మునగపాటి నవీన్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రొల చంద్రయ్య తో కలిసి 8 వ వార్డులో మార్కెట్ యార్డ్ పక్కన నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేశారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా మార్కెట్ యార్డ్ తో పాటు ఎంపీడీవో కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విడతల వారీగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ పంచాయతీ సెక్రటరీ సుజాత, పోతర్ల సుదర్శన్ కాడెమోని ప్రభాకర్, కాకి ఫరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసల జల్లు





- వరుసగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం పట్ల రేవంత్ రెడ్డి అభినందన

**రాజేంద్రనగర్, మార్చి 7 (నగరనిజం ప్రతినిధి):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కు శ్రీకారం చుట్టేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసల జల్లు కురిపించారు. ప్రజల ఆదరాభిమానాలతో వరుసగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రకాష్ గౌడ్ ను రేవంత్ రెడ్డి అభినందించారు. శుక్రవారం రాత్రి రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్, కొత్వాల్ గూడ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.... ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ఒక నాయకుడు వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికల అవడం అంటే మామూలు మాట కాదని ఆయన కితాబిచ్చారు. గతంలో పాలు కూడా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ మూడోసారి పోటీ చేసి ఓడిపోయానని, ఆ తర్వాత నాలుగోసారి ఎంపీగా పోటీ చేసి గెలుపొందినట్లు చెప్పుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఉండే ప్రకాష్ గౌడ్.... ఓటమి లేకుండా ఎమ్మెల్యేగా గెలుపొందడం అభినందనీయమన్నారు. గతంలో ముఖ్యమంత్రిని కలవాలంటే అనేక అడ్డంకులు ఉండేవని, కానీ నేడు ఎమ్మెల్యేలు నేరుగా వచ్చి నన్ను కలిసే పరిస్థితి ఉందని వివరించారు.తనతో ఉన్న చనువు కారణంగా ప్రకాష్ గౌడ్ నేరుగా వచ్చి ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి చెనమోని రమేష్ సత్కారం



**ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పోచారం గ్రామానికి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శనివారం మంగళపల్లి చౌరస్తా వద్ద ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం చెనమోని రమేష్ మాట్లాడుతూ... ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం శుభపరిణామం అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు చెనమోని సురేష్, పల్నాటి యాదయ్య, టోని, తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) :** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్ డివిజన్ కమ్మగూడ గ్రామంలోని లక్ష్మీనగర్ కాలనీ, సుందరయ్య నగర్ కాలనీకి చెందిన పలువురు లబ్ధిదారుల కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.రాగ్యా నాయక్, రాజునాయక్, కాలనీల వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ భూముల్లో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకండి

- డీపీఓ సురేష్ మోహన్



**రాజేంద్రనగర్, మార్చి 7 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ మండలం తో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా సరే అసైన్మెంట్ భూముల్లో చేపట్టే అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి (డీపీఓ) వి. సురేష్ మోహన్ సర్పంచులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తే ఆ తర్వాత జరిగే పరిణామాలకు సర్పంచులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో పర్యటించారు రంగారెడ్డి జిల్లా డీపీఓ సురేష్ మోహన్, డీ.ఎల్.పీ.ఓ సతీష్ రెడ్డి, శంషాబాద్ ఎంపీడీవో మున్నీ. ఈ సందర్భంగా మాట్లాడిన డీపీఓ సురేష్ మోహన్..... ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ బాధ్యతల విషయంలో జాగ్రత్తగా మసులుకోవాలని సూచించారు. ప్రధానంగా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టేవారి డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో, అసైన్మెంట్, సీలింగ్ భూముల్లో ఇల్లు నిర్మాణం చేపడితే వాటికి ఎలాంటి అనుమతులు మంజూరు చేయరాదని, ఒకవేళ డోర్ నెంబర్ కేటాయిస్తే ఆ తర్వాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని డీపీఆ హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించరాదని ఆదేశించారు.

# ప్రభుత్వం చొరవ చూపి.. కోకట్ గ్రామ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

- కోకట్ ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా.
- కోకట్ గ్రామ సర్పంచ్ పబ్బన్ గారి రాజేందర్ రెడ్డి స్పష్టీకరణ



వికారాబాద్ జిల్లా యాలాల మండలం కోకట్ గ్రామ పంచాయతీలోపలు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం చొరవ చూపి నిధులు కేటాయించాలని గ్రామ సర్పంచ్పబ్బన్ గారి రాజేందర్ రెడ్డి విన్నవించారు.లఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాల కాంపౌండ్ వాల్ మంజూరు అయిందని.. అదే విదంగా, గ్రామంలో సిసి రోడ్లు, మురుగు కాల్వలు, ఆసుపత్రి, గోదాం తదితర అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిస్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ఆదర్శ గ్రామ పంచాయతీగా కోకట్ గ్రామాన్ని తీర్చి దిద్దుతానని స్పష్టం చేశారు.

# సర్కారు బడులకు చేయూతనివ్వండి





- డీపీఓ సురేష్ మోహన్
- 100 రోజుల ప్రణాళిక లో భాగంగా పెద్ద షాపూర్ జెడ్పీ హైస్కూల్ లో సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన
- ముఖ్యఅతిథిగా హాజరైన డీపీఓ సురేష్ మోహన్
- పారిశుధ్యం పై ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులకు డీపీఓ దిశా నిర్దేశం
- మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీపీఓ సురేష్ మోహన్

**రాజేంద్రనగర్, మార్చి 7 (నగరనిజం ప్రతినిధి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సర్పంచుల తోపాటు అధికార యంత్రాంగం కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా డీపీఓ వి.సురేష్ మోహన్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయాలన్న డీపీఓ.... పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిని సాదించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్థానిక సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డీపీఓ సురేష్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన డీపీఓ సురేష్ మోహన్..... సర్కారు బడుల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిని సాటించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు సర్కారు బడుల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. వందరోజుల అప్రణాళికలో భాగంగా ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిందని డీపీఓ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తలపెట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి సర్పంచ్ లతోపాటు అధికారులంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు. సమిష్టి కృషితోనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది పాఠశాల ఆవరణలో పారిశుధ్యం పనులు చేపట్టి చెత్తాచెదారాన్ని తొలగించారు.





### జీతాల కోసం డీపీఓ కు మొరపెట్టుకున్న పారిశుద్ధ్య సిబ్బంది

ఈ సందర్భంగా పెద్ద షాపూర్ గ్రామపంచాయతీకి చెందిన పలువురు పారిశుధ్య సిబ్బంది తమకు సకాలంలో జీతాలు అందడం లేదని డీపీఓ సురేష్ మోహన్ దృష్టికి తీసుకువచ్చారు. రెండు మూడు నెలలకు ఓసారి జీతాలు ఇస్తుండడం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు డీపీఓ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన డీపీఓ సురేష్ మోహన్.... పరిశీలించి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

### మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీపీఓ

ఈ సందర్భంగా పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం సిద్ధం చేసి ఉంచిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు డీపీఓ సురేష్ మోహన్. సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, డీ.ఎల్.పీ.ఓ సతీష్ రెడ్డి, శంషాబాద్ ఎంపీడీవో మున్నీ తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీపీఓ సురేష్ మోహన్.... విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి నందు ముదిరాజ్, డి.ఎల్.పీ.ఓ సతీష్ రెడ్డి, శంషాబాద్ ఎంపీడీవో మున్నీ, గ్రామపంచాయతీ సభ్యులు ఎల్లని కృష్ణవేణి కిషోర్ గౌడ్, జిల్లా అంబికా శ్రీనివాస్ ముదిరాజ్, బత్తుల నిర్మల హనుమంతు యాదవ్, కేశంపేట చంద్రకాంత్ యాదవ్, గండి పరమేశ్వరి పవన్,పూర్ణం కుమార్, కొమ్మగళ్ళ ఆనంద్, కొమ్మగళ్ళ సుమలత మల్లేష్, కేశంపేట నవీన్ ముదిరాజ్, ఆవుల శాంతా యాదయ్య, పెల్లి మడుగు బాలకృష్ణ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, కారోబార్ చక్రధర్, స్థానిక నేతలు గాదె రాజశేఖర్, ఎల్లని శ్రీధర్ గౌడ్, బోద్దం కపిల్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**ఎల్బీనగర్, మార్చి 7 (నగర నిజం):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తపేట డివిజన్ పరిధిలోని కమర్షియల్ టాక్స్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు."జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కాటా విజయ గౌడ్" ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి "కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్" సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి, దేశ అభివృద్ధికి కూడా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తల్లి, అక్క, చెల్లి, గురువు వంటి ఎన్నో బాధ్యతలను నిర్వర్తిస్తూ మహిళలు సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి కార్యక్రమాలలో కూడా మహిళలు తమ ధైర్యం, సేవాభావం మరియు నాయకత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. దేశ రక్షణలో, సేవా కార్యక్రమాలలో మరియు వివిధ రంగాలలో మహిళలు ముందుండి పనిచేస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటా విజయ గౌడ్ మిత్ర బృందం సభ్యులు, బీజేపీ నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, ఉపేందర్ సింగ్, గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





### ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తాం: రేవంత్ రెడ్డి హామీ

**హైదరాబాద్, నగరనిజం:**మావోయిస్టు కీలక నేత గణపతి లొంగిపోవాలని, ఆయనకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్లోని బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి సమక్షంలో 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మావోయిస్టులపై అవకాశం ఉన్న కేసులను ఎత్తివేస్తామని తెలిపారు. లొంగిపోయిన వారికి ఆర్థిక, ఆరోగ్య భద్రత ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు.లొంగిపోయిన మావోయిస్టులు లేవనెత్తే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆయుధాలతో మావోయిస్టులు లొంగిపోవడం చరిత్రలో ఇదే మొదటిసారి అని గుర్తు చేశారు. వారు తమకు వైద్య సాయం కావాలని కోరారని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# అజిత్ నగర్ లో కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు

- పాల్గొన్న రంజిత్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ భీమ్ భరత్.




**మొయినాబాద్,మార్చి 07 (నగర నిజం):** పండుగలను అందరూ కలిసి జరుపుకుంటేనే ఆ పండుగలు ఎంతో ఆనందంగా ఉంటాయని ఉత్సవాన్ని నింపుతాయని చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యుడు రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ లు పేర్కొన్నారు మున్సిపల్ పరిధిలోని అజిత్ నగర్ లో ఐదో వార్డు కౌన్సిలర్గా గెలుపొందిన అమరేందర్ రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా అజిత్ నగర్ లోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర సూపర్ సార్ నక్కలపల్లి గౌరీ సతీష్. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇన్ భరత్ మైనా బాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ లు పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఆరగించారు ఈ సందర్భంగా అజిత్ నగర్ ఐదవ వార్డ్ కౌన్సిలర్గా గెలుపొందిన అమరేందర్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళల పెండ్లిలకు 51 వేలు ఆడపిల్ల పుడితే 21. వేలు హామీలో భాగంగా కొంతమందికి సెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున ఐదో వార్డులో అమరేందర్ రెడ్డిని గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్నందుకు అమరేందర్ రెడ్డిని అభినందించారు దేశంలో ప్రజలంతా ఒకటేనని అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సుఖసంతోషాలు పాలుపంచుకుంటారని పేర్కొన్నారు పండుగలను అందరూ కలిసి జరుపుకోవాలని సూచించారు ముస్లింలకు పవిత్రమైన అతి పెద్ద పండుగ రంజాన్ అని అన్నారు రంజాన్ పర్వదినం రోజా ఉండడం వారికి ఎంతో ప్రీతికరమైనదని తెలిపారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేం భరత్ అధికారఫోక్ పర్సన్ నక్కలపల్లి గౌరీ సతీష్ మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి. నరేందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి నరేందర్ గౌడ్ మైనార్టీ సోదరులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత, అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు మహిళా హక్కుల రక్షణ మరియు భద్రత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రాధిక మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో అన్ని రంగాలలో రాణించాలని తమ హక్కులు బాధ్యతలు తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చట్టంలో పొందుపరిచిన హక్కుల రక్షణ మరియు భద్రత విషయాలను గుర్తుంచుకొని జాగ్రత్తగా తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ సురేఖ, అంతర్గత ఫిర్యాదుల విభాగం కన్వీనర్ డాక్టర్ రచన, డాక్టర్ నీలిమ మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్ వద్ద అండర్ పాస్ నిర్మించండి





- సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్
- కలెక్టర్‌ను కోరుతూ డీపీఓ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్
- హైవే విస్తరణతో రోడ్డు దాటేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన
- విద్యార్థులు, వృద్ధులను దృష్టిలో పెట్టుకొని హైవేపై అండర్పాస్ నిర్మించాలని విజ్ఞప్తి

**రాజేంద్రనగర్, మార్చి 7 (నగరనిజం ప్రతినిధి):** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో పెద్ద షాపూర్ వద్ద ప్రజలు రోడ్డు దాటేందుకు వీలుగా అండర్పాస్ వంతెన నిర్మించాలని స్థానిక సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి (డీపీఓ) సురేష్ మోహన్ కు సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో ఇక్కడ నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్, వాపోయారు. పెద్ద షాపూర్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ తో పాటు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారికి అవతల కెనరా బ్యాంక్ ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇటు స్కూలుకు వచ్చే విద్యార్థులు అటు బ్యాంకు లావాదేవీల కోసం వెళ్లే గ్రామ ప్రజలు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిని దాటాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, ఆవేదన వ్యక్తం చేశారు. అసలే జాతీయ రహదారి కావడంతో నేషనల్ హైవే ను దాటేందుకు ప్రయత్నిస్తూ రోడ్డు ప్రమాదానికి గురై చాలా మంది ప్రాణాలు కోల్పోయారని సర్పంచ్ ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద షాపూర్ చౌరస్తా వద్ద అండర్పాస్ వంతెన నిర్మాణం విషయంలో గతంలో అనేకమార్లు నేషనల్ హైవే అథారిటీ అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రజల సంక్షేమం కోసం పెద్ద షాపూర్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిని దాటడానికి వీలుగా అండర్పాస్ వంతెన నిర్మించాలని సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన డీపీఓ సురేష్ మోహన్..... ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి నందు ముదిరాజ్, డి.ఎల్.పీ.ఓ సతీష్ రెడ్డి, శంషాబాద్ ఎంపీడీవో మున్నీ, గ్రామపంచాయతీ సభ్యులు ఎల్గని కృష్ణవేణి కిషోర్ గౌడ్, జిల్లా అంబికా శ్రీనివాస్ ముదిరాజ్, బత్తుల నిర్మల హనుమంతు యాదవ్, కేశంపేట చంద్రకాంత్ యాదవ్, గండి పరమేశ్వరి పవన్,పూర్ణం కుమార్, కొమ్మగళ్ళ ఆనంద్, కొమ్మగళ్ళ సుమలత మల్లేష్, కేశంపేట నవీన్ ముదిరాజ్, ఆవుల శాంతా యాదయ్య, పెల్లి మడుగు బాలకృష్ణ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, కారోబార్ చక్రధర్, స్థానిక నేతలు గాదె రాజశేఖర్, ఎల్గని శ్రీధర్ గౌడ్, బోద్దం కపిల్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం కావాలి

- డీఈవో ఏ. రమేష్ కుమార్




**నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 7 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** విద్యార్థులు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా తీసుకుని పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి పాఠశాలల గదులు, ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. చెత్తను తొలగించి పాఠశాలలోని ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పితే భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పారిశుధ్య సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని చెప్పారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో వేయాలని విద్యార్థులకు సూచించారు. గాంధీజీ చెప్పిన పరిశుభ్రత సూత్రాలను ప్రతి విద్యార్థి జీవితంలో పాటించాలని ఆయన తెలిపారు. ఎవరైనా రోడ్డుపై లేదా పాఠశాల ప్రాంగణంలో చెత్త వేస్తే దానిని తీసి సరైన ప్రదేశంలో వేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని చెప్పారు. అలాగే మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాలకు పాఠశాలలలో సేకరించిన చెత్తను తరలించేలా ప్రతి ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని డీఈఓ సూచించారు. పాఠశాలలలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలకు సారీ చెప్పిన ఇరాన్ ప్రధాని

**హైదరాబాద్, నగరనిజం:** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో యుద్ధం కొనసాగుతున్న సమయంలో, గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పారు. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర యుద్ధం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఇరాన్ గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆస్తులపై బాంబు దాడులు చేస్తోంది. తమ దేశంపై దాడులు చేస్తే ప్రతిదాడి చేస్తామని గల్ఫ్ దేశాలు కూడా ఇరాన్‌ను హెచ్చరించాయి. ఇలాంటి తరుణంలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ ప్రజలను ఉద్దేశించి అధ్యక్షుడు ఒక టీవీ ఛానల్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇక ఎలాంటి దాడులు జరగబోవని పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. అయితే పొరుగు దేశాలు తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు. "ఇరాన్ దాడికి గురైన పొరుగు దేశాలకు నా తరఫున, ఇరాన్ ప్రజల తరఫున క్షమాపణలు చెబుతున్నాను. గల్ఫ్ దేశాలపై ఇక దాడులు జరగవు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యం: డిఇఓ రమేష్ కుమార్






**నాగర్ కర్నూల్ జిల్లా మార్చి7 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం):** మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బిజినపల్లి మండల పరిధిలో విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఇఓ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అమూల్యమని, ముఖ్యంగా విద్యా రంగంలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పడంలో మహిళా ఉపాధ్యాయులు ముందుంటారని డిఇఓ పేర్కొన్నారు. మహిళలు విద్యా రంగంలో మరింత ముందుకు రావాలని, వారి సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్థుల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మండల విద్యాధికారి రఘునాథ్ శర్మ, తపస్ జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, టి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ శర్మ, వివిధ మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు



**హయత్‌నగర్, మార్చి 7 (నగర నిజం):** హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షత వహించారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ అపర్ణా చతుర్వేది ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మరియు విద్యార్థుల కోసం పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం వంటి వివిధ సాంస్కృతిక మరియు ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఇందిరా, అధ్యాపకులు డాక్టర్ గీతానాయక్, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ నాగేంద్రతో పాటు మహిళా లెక్చరర్లు రజిత, ఉమారాణి, మమత, శిరీష, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.




# పొల్యూషన్ సమస్యను పరిష్కరించేందుకు కృషి





- పది రోజుల్లో ఆర్టీసీ బస్సు సమస్యలను తీరుస్తా..
- మీ కష్టాలను తీర్చటానికే మీ ముందుకు వస్తున్న..
- అర్హులైన పేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పోచారంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) :** రైస్ మిల్, ప్లై వుడ్ ల నుండి వస్తున్న పొల్యూషన్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజల కష్టాలను, బాధలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజల వద్దకే పాలనా అందిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వ్యవస్థకు స్వస్తి పలకుతూ ఈ కార్యక్రమం ప్రభుత్వం తీసుకుందని వివరించారు. పోచారం గ్రామంలో ప్రతి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రైస్ మిల్, ప్లైవుడ్ లనుండి వస్తున్న పొల్యూషన్ సమస్యను పొల్యూషన్ బోర్డు అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పది రోజుల్లో ఆర్టీసీ బస్సు సమస్యలను కూడా తీరుస్తానని హామీ ఇచ్చారు. ఇది ప్రజాప్రభుత్వం ప్రజలు కోరుకున్న ప్రభుత్వం అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ప్రజలకు ప్రతీ అధికారి జవాబుదారి తనంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు అందేల చూడటం అధికారుల బాధ్యతేనన్నారు. గ్రామాలలో అండర్ డ్రైనేజి వ్యవస్తను మెరుగుపరచాలన్నారు. గ్రామాలలో క్రమం తప్పకుండ సానిటైజింగ్ చేయాలన్నారు. అధికారులు అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందించాలన్నారు. ప్రజాప్రతినిదులు, అధికారులు ప్రజల భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతంగా అమలు చేయాలని కోరారు. ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో బాలశంకర్, ఎంపీఓ ఉషాకిరణ్, గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్, ఉపసర్పంచ్ మైలారం కృష్ణ, వార్డు సభ్యులు గొరిగే కుమార్, రమేష్, వినోద్ కుమార్, పులకంటి రణవీర్ రెడ్డి, వసంత, శిరీష, దీపిక, కవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుమ్మటి శ్రీశైలం, సుబ్బారు మల్లిక, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్, ఎపీఓ చారి, గ్రామపంచాయతీ కార్యదర్శి లింగం, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

8 ఆదివారం, మార్చి 2026

## బాలింతలు, గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

- కురిమిద్ద సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు



**ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) :** బాలింతలు, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు అన్నారు. శనివారం యాచారం మండలం కురిమిద్ద గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలం శ్రీవిద్య మాట్లాడుతూ... బాలింతలు, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం తలెత్తకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోజువారి ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని ఎక్కువ తీసుకోవాలన్నారు. తినే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, ధాన్యాలు వంటివి సంపూర్ణ ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ నీలం శ్రీవిద్యను అంగన్వాడి సూపర్ వైజర్, టీచర్ శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నప్రసరణ, సీమాంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సుపర్ వైజర్ తులసి, టీచర్లు సుల్తానా బేగం, లక్ష్మీ, ఆశా వర్కర్ లలిత, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతా స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే


- పిల్లల ఎదుగుదలను ప్రదర్శించే ఒక గర్వించదగ్గ సందర్భం




**మెదక్ బ్యూరో నగర నిజం :**ఆడుతూ.. పాడుతూ నేర్చుకునే చిన్న పిల్లల మొదటి మైలురాయి... వారి ఎదుగుదలను మరియు అభ్యసన ప్రయాణాన్ని వేడుకగా జరుపుకునే ఒక ముఖ్యమైన సందర్భం.. చిన్నారులు నేర్చుకున్న తొలి దశకు ముగింపు మరియు ప్రాథమిక పాఠశాల లోకి అడుగుపెట్టే కొత్త ప్రయాణానికి గీతా స్కూల్ ప్రాంగణం అందంగా ముస్తాబయింది. చిన్న చిన్న కాప్స్, గౌన్లు ధరించి పిల్లలు చేసిన ప్రదర్శనలు తల్లిదండ్రులకు మధురమైన జ్ఞాపకాలను మిగిల్చాయి.ఈ సందర్బంగా పాఠశాల చైర్మన్ పి. ఉష మాట్లాడుతూ.. ఈ వేడుక పిల్లలలో చదువుపై ఆసక్తిని, నేర్చుకోవాలనే ఉత్సాహాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ సందర్బంగా కరెస్పాండెంట్ రామాంజనేయులు, డైరెక్టర్ భరత్, మౌనిక, రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్, ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ శాంతి మరియు ఉపాధ్యాయినులు చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## వేసవిలోనూ నిరంతరాయ విద్యుత్

- బాలానగర్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ ముందస్తు చర్యలు




**హైదరాబాద్ మార్చి 7 (నగర నిజం ప్రతినిధి):** భానుడి భగభగలు మొదలవ్వకముందే నగరంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు టీజీస్పడీసీల్ నడుం బిగించింది. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించింది.బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు ఐడీపీఎల్ ఏఈ (ఆపరేషన్స్) మహ్మద్ అక్బర్ నేతృత్వంలోని బృందం ఇటీవల విస్తృత గ్రౌండ్ సర్వే నిర్వహించింది. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సాంకేతిక మార్పులు చేపట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి.వేసవిలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫ్యూజులు పోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి విద్యుత్ శాఖ 'లోడ్ బైఫురకేషన్' (ూశ్ఱు ఎఱటబతీషaఱశీఅ) వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఒకే ఫీడర్‌పై ఉన్న అదనపు భారాన్ని తగ్గించడం, పాత వైరింగ్ స్థానంలో అత్యాధునిక 'బంచ్ కేబుల్స్' ఏర్పాటు చేయడం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఈ అక్బర్ మాట్లాడుతూ, "వేసవిలో వచ్చే ఈదురు గాలులు, అధిక వేడి వల్ల షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ఈ కొత్త కేబులింగ్ వ్యవస్థ రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే మా ప్రాధాన్యత," అని అక్బర్ పేర్కొన్నారు.బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ పనుల పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉంటాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డికి జరిగింది జాతి ఉద్యోగుల సన్మానం కాదు

- జాతి ద్రోహుల సన్మానం
- సన్మానం చేయించుకునే అర్హత మాదిగ జాతి నమ్మకద్రోహి రేవంత్ రెడ్డికి లేదు
- సన్మానం చేసే నైతికత స్వార్థపరులైన ద్రోహులకు లేదు: ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్



హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ మార్చి 7(నగరనిజం) దమ్ముంటే రేవంత్ రెడ్డికి ఎందుకు సన్మానం చేశారో చేయించుకున్న రేవంత్ రెడ్డి చేసిన స్వార్థపరులు ఇద్దరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు మండిపడ్డారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎందుకు రేవంత్ రెడ్డికి సన్మానం ?

1) గత నోటిఫికేషన్లకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని చెప్పి వర్గీకరణ లేకుండానే 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగ నిరుద్యోగుల కడుపు కొట్టినందుకా?

2) సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత కూడా ఎస్సీ వర్గీకరణ చట్టం చేయకుండా మాలలు ఒత్తిడికి తలొగ్గి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి మాదిగలకు అన్యాయం చేసినందుకా?

3) ఎస్సీ వర్గీకరణలో 11% వాటా రావాల్సిన మాదిగలకు 9 శాతం మాత్రమే కేటాయించి అన్యాయం చేసినందుకా ?

4) శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు రావాల్సిన ఎమ్మెల్యే టికెట్లను తగ్గించినందుకా ?

5) లోక్ సభ స్థానాల్లో ఒక్క టికెట్ కూడా మాదిగలకు ఇవ్వకుండా జాతి గొంతు కోసినందుకా ?

6) శాసనమండలి ఖాళీ స్థానాలలో 5 లో ఒకటి కూడా మాదిలకు కేటాయించకుండా రాజకీయ దగా చేసినందుకా?

7) రాజ్యసభ సీటు రెడ్డికి ఇచ్చి మాదిగలకు ఇవ్వకుండా మోసం చేసినందుకా ?

8) నామినేటెడ్ పదవుల్లో మాదిగల సంఖ్యను తగ్గించి ప్రభుత్వ పాలన నుండి వెలివేసినందుకా ?

8) అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకారం మాదిగ ఉద్యోగస్తులకు పదోన్నతులు ఇవ్వకుండా వారి ఎదుగుదలను అడ్డుకుంటున్నందుకా

10) కర్ల రాజేష్ మాదిగ లాకప్ డెత్ సంఘటనపై మౌనంగా ఉన్నందుకా

ఎందుకు సన్మానాలు, ఎందుకు సత్కారాలు అని అన్నారు. రేవంత్ రెడ్డితో మాదిగలకు ఒరిగిందేమీ లేదు, జరిగిందేమీ లేదని నిన్న జరిగిన ముఖ్యమంత్రి సన్మాన సభ చెత్త సభ. ఇలాంటి చెత్త సన్మానాలు చేసుకొని, చెత్త సభల్లో పాల్గొని ముఖ్యమంత్రి తన గౌరవాన్ని, విలువను, పరువును తగ్గించుకోవద్దని, నిన్న స్వార్థపరులు చేసిన సన్మాన సభలో పాల్గొని రేవంత్ రెడ్డి మాదిగ జాతికి మరింత దూరం అయ్యాడని అన్నారు. వేంనరేందర్ రెడ్డిని నెత్తి మీద పెట్టుకొని దొమ్మాటి సాంబయ్య మాదిగను అణగద్రొక్కిన రేవంత్ రెడ్డి ఇకనైనా తన వైఖరిలో మార్పు తెచ్చుకొని ఖాళీ అయిన వేం నరేందర్ రెడ్డి యొక్క చీఫ్ అడ్వైజర్ స్థానాన్ని దొమ్మాటి సాంబయ్య తో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

పోరాటం చేస్తే హక్కులు వస్తాయి

సన్మానాలు చేస్తే పదవులు వస్తాయి. పదవులు వ్యక్తుల స్వార్థం హక్కులు జాతి సొంతమని హితవు పలికారు. కాబట్టి డా.బి. ఆర్ అంబేద్కర్ , డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతికి మాదిగ ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన హక్కులను పోరాడి సాధించుకుందాం తప్ప పాలకులకు ఊడిగం చేసి, భజన చేసి తెచ్చుకోవాల్సిన కర్మ జాతికి లేదని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు డా. చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర నాయకులు వీరపాకుల పరుశురాం మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, కోలా హరీష్ మాదిగ, కనకపుడి మహేంద్ర మాదిగ, దూడ వంశీ మాదిగ, నర్సింగరావు మాదిగ, వెంకటేష్ మాదిగ పాల్గొన్నారు.

## వేములకొండలో రైతులకు అవగాహన సదస్సు

**వలిగొండ మార్చి 7( నగర నిజం)**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలోని రైతు వేదికలో రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. శ్రీలత, మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) అంజనీ దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) భగీరథ, సాయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. శ్రీలత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేయడం, అధిక దిగుబడులు పొందేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం అవసరమని తెలిపారు. పంటల్లో ఎరువుల సరైన వినియోగం, పురుగుమందుల మోతాదులు, నీటి సంరక్షణ విధానాలు, పంటలను వ్యాధులు మరియు పురుగుల నుంచి రక్షించే పద్ధతులపై రైతులకు వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ అధ్యక్షత వహించారు. వెంకటపురం గ్రామ సర్పంచ్‌తో పాటు స్థానిక రైతులు, వివిధ రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటలను సాగు చేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని అధికారులు సూచించారు. ఈ అవగాహన సదస్సు రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని రైతులు తెలిపారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. శ్రీలత తెలిపారు.




## సమాజ నిర్మాణంలో మహిళల పాత్రే కిలకమ్

**ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.పోచయ్య**



**మొయినాబాద్, మార్చి 7 (నగర నిజం):** సమాజ నిర్మాణంలో మహిళల పాత్రే కీలకమని ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.పోచయ్య అన్నారు. శనివారం మొయినాబాద్లో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సామాజికంగా, ఆర్థికంగా బలపడాలన్నారు. మహిళా సాధికరతను సాధించాల్సిన అవసరం ఉందని.. ఆ దిశగా నేటి మహిళాలోకం పోరాలన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లయ్య, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటస్వామి, గణేష్, సుధాకర్, ప్రధానోపాధ్యాయులు, జేఏసీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో ఆధునిక భవిషత్ నిర్మాణానికి పునాది

- ఏవీఎన్ఐఈటీ కళాశాల కార్యదర్శి నవీన్ రెడ్డి
- ఏవీఎన్ఐఈటీలో కృత్రిమ మేధస్సుపై జెనరేటివ్ బూట్‌క్యాంప్ హ్యాకథాన్



**ఇబ్రహీంపట్నం, మార్చి 7 ( నగరనిజం ) :** కృత్రిమ మేధస్సుతో ఆధునిక భవిషత్ నిర్మాణానికి పునాది వేయవచ్చని ఏవీఎన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి ఎ.నవీన్ రెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాందాస్ పల్లిలో ఉన్న ఏవీఎన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లో స్మార్ట్ బ్రిడ్జ్, నాస్ కామ్ సంస్థల సహకారంతో "కృత్రిమ మేధస్సుపై జెనరేటివ్ బూట్ క్యాంప్ హ్యాకథాన్" పేరిట మూడు రోజుల పాటు సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా బూట్‌క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, జెనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై నిపుణులు ప్రాయోగిక శిక్షణ అందించారు. అనంతరం శనివారం రోజున హ్యాకథాన్ నిర్వహించగా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ ఏఐ ఆధారిత వినూత్న ప్రాజెక్టులను రూపొందించి పోటీలో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏవీఎన్ఐఈటీ కళాశాల కార్యదర్శి ఎ నవీన్ రెడ్డి విద్యార్థులకు ఏఐ ఆధారిత పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచడంతో పాటు సృజనాత్మక ఆలోచనలకు వేదికగా నిలుస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచాన్ని ఏఐ సాంకేతికత వేగంగా మార్చుతోందని అన్నారు. విద్యార్థులు కొత్త సాంకేతికతలను నేర్చుకుంటూ సృజనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇటువంటి బూట్‌క్యాంపులు, హ్యాకథాన్‌లు విద్యార్థులలో ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా షేక్ అబ్దుల్ నబీ మాట్లాడుతూ హ్యాకథాన్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు సమస్యలను విశ్లేషించి పరిష్కారాలను రూపొందించే నైపుణ్యాలను పెంపొందించుకుంటారని చెప్పారు. భవిష్యత్తులో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను ఇటువంటి కార్యక్రమాలు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ బ్రిడ్జ్ ప్రోగ్రామ్ మేనేజర్లు భారద్వాజ్, అక్షయ్, కోఆర్డినేటర్లు డా సురేష్, డా.రేవతి, కళాశాలలు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్న పిల్లలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు ఎందుకు

- చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్
- చంద్రబాబు జనాభా విధానంపై వైఎస్ షర్మిల వ్యంగ్యం
- నిరుద్యోగులు ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటున్నారని ఆవేదన
- రాష్ట్ర అప్పులు 12 లక్షల కోట్లకు చేరాయని మండిపాటు

**హైదరాబాద్, నగరనిజం:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు."చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా? మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా? ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE